# JP-2-18

**PAPER II / प्रश्न-पत्र II**
**Telugu Language Supplement**
**तेलुगु भाषा परिशिष्ट**
**PART IV & V / भाग IV & V**

This booklet contains 20 pages.
इस पुस्तिका में 20 पृष्ठ हैं ।

**Test Booklet Code**
**परीक्षा पुस्तिका संकेत**

# Q

**Test Booklet No.**
**परीक्षा पुस्तिका संख्या**

694466

**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए निर्देशों को ध्यान से पढ़ें ।**

**For instructions in Telugu see Page 2 of this Booklet. / तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें ।**

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Blue / Black Ball Point Pen only** for writing particulars on this page / marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **Q**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language I - (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language II - (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The languages being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part -V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

## *परीक्षार्थियों के लिए निर्देश*

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल नीले/काले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **Q** । यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है । अगर यह भिन्न हो तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा I - (तेलुगु) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा II - (तेलुगु) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से संबंधित प्रश्न दिए गए हैं । **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए ।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ़ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

Name of the Candidate (in Capitals) : ____________________
परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) :
Roll Number : in figures ____________________
अनुक्रमांक : (अंकों में)
: in words ____________________
: (शब्दों में)
Centre of Examination (in Capitals) : ____________________
परीक्षा केन्द्र (बड़े अक्षरों में) :
Candidate's Signature : ____________________ Invigilator's Signature : ____________________
परीक्षार्थी के हस्ताक्षर : निरीक्षक के हस्ताक्षर :
Facsimile signature stamp of
Centre Superintendent ____________________

Q Q

SEAL

ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.

# JP-2-18

పరీక్ష పుస్తక సంకేతం

**Q**

## ప్రశ్న పత్రం II
## తెలుగు భాష సప్లిమెంట్
## భాగము IV మరియు V

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం/నలుపు రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత Q. జవాబు పత్రాలలో సైడ్-2 పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్చు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   భాగం IV : భాష I — (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   భాగం V : భాష II — (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష **I** మరియు/లేక భాష **II** భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.
8. పరీక్షార్థి భాగము **V (భాష II)** లోని ప్రశ్నలను (భాగము **IV** లో) ఎంపిక చేసుకొన్న భాష **I** (భాష **IV** లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు **OMR** జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రంపేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of

Centre Superintendent ____________________

పరీక్షార్థి తెలుగును భాష — I గా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితే వారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

# భాగము – IV

## భాష –I

## తెలుగు

సూచన : ఇచ్చిన పేరాను చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సరి అయిన సమాధానాలు గుర్తించండి. (ప్ర. 91 నుండి 99 వరకు)

శ్రీశ్రీ లో అభ్యుదయ భావన ఎంతగా మేల్కొని ఉన్నప్పటికీ, అతని కవితాత్మ, ఆభావాల నెప్పుడూ శిల్ప సహితంగానే వెలవరిస్తూ ఉంటుంది. అందుకే ఆయన నినాదాలకవిగాక, నాదబ్రహ్మ అని ప్రశంసపొందాడు. శ్రీశ్రీ రచనలన్నీ జాగ్రత్తగా పరిశీలిస్తే, ప్రాచీన కావ్యాల మీద అతనికున్న అధికారమూ, తనకాలంలో పాశ్చాత్య దేశాల్లో వ్యాపించిన అనేక ముఖాల శిల్పరీతులూ, ఒక తీవ్ర సమ్మేళన పొందిన లక్షణం స్పష్టంగా కనిపిస్తుంది. మనకి నచ్చిన సిద్ధాంతాల ఉదాహరణలే శ్రీశ్రీ లోనించి తీసుకుని తీవ్రవాదం చెయ్యడం వేరు; అతని రచనలన్నీ పరిశీలించి ఒక సమగ్ర నిర్ణయానికి రావడం వేరు. ఈ రెండోది మాత్రమే సంపూర్ణ విమర్శ ఔతుంది. మొదటిది, కవి ఆత్మ లక్షణాన్ని అంచనా వెయ్యక, అసమగ్రమే ఔతుంది.

శ్రీశ్రీ అత్యున్నత శిల్ప స్పృహలో నుండి పుట్టినవి అతని నాటికలు. బలమైన శైలి, అతిలోకమైన భావానాశక్తి, సాంకేతిక నైపుణ్యమూ, మానవుని మూల విలువల్ని ప్రశ్నించే ఆలోచనల రూప కల్పనమూ- ఈ నాటికలకి విశిష్టతని చేకూరుస్తున్నై. మామూలుగా నాటికలు పాత్రలు, సన్నివేశాలూ, రసనిర్వహణా మొదలైన వాటిమీద ఆధారపడి ఉంటై. కాని శ్రీశ్రీ నాటికల్లో ఏదోఒక ఉదాత్త భావమే అంతస్స్రవంతిగా ఉంటుంది. ఆ భావానికి శిల్పపుదుస్తులు తొడిగి నిలబెట్టడమే శ్రీశ్రీ ధ్యేయం. అతని భావ వైచిత్రిని, దానికి దీప్తి నిస్తున్న శిల్ప విలక్షణత్వాన్నీ వివరించడం ఈ వ్యాస లక్ష్యం.

శ్రీశ్రీ నాటికలు 11. వీటిలో సుప్తాస్థికలు, ఒంటరి బావి, భూతాల కొలిమి - అనే మూడు కేవలం కవితారూపమైనవి. గవేషణ, విదూషకుడి ఆత్మహత్య, గ్రామఫోను రికార్డుల తిరుగుబాటు, గుమాస్తాకల, మరో ప్రపంచం - అనే ఐదు, అభ్యుదయభావ చైతన్యం పునాదిగా గలవి. చతురస్రం, అనంతరయాత్ర, బలి- అనే మూడు నాటికలు, అలౌకికాలోచన ప్రధానమైనవి. నిత్య జీవితపు విలువల్ని అధిగమించిన ఊహలతో కూడిఉన్నవి. ఈ మూడు విధాలుగా నాటకల్ని విభజించడం ప్రాధాన్య వివక్షచేతనే గాని, కవితా భావన, అభ్యుదయాలోచన, శిల్పదృష్టి మొదలైనవి అన్ని నాటికల్లోను ఆవరించుకుని ఉంటై.

## II

"సుప్తాస్థికలు" కవితా శిల్ప దృష్టితో చూస్తే మొట్టమొదట పేర్కొనవలసిన రచన. ఇది గాంధీజీ మరణానికి ప్రజలు పొందిన దుఃఖాన్నీ, యావత్ ప్రపంచమూ పొందిన స్పందననీ తెలియజేస్తుంది. ప్రపంచమంతా స్పందించిందన్న విషయాన్ని చెప్పడానికి కవి యిందులో చివరికి రెండు నక్షత్రాలు సంభాషించినట్లు చెప్పాడు. అనేక యోజనాల దూరాన ఉన్న రెండు నక్షత్రాల్లో సోదరియైన తార నిద్రపోతూ, హఠాత్తుగా లేచి, తమ్ముడితో గాంధీజీ మరణాన్ని గూర్చి చెప్తుంది. అది "హింసకీ అహింసకీ యుద్ధం" అంటుంది. నక్షత్రాలు మహాత్ముని మరణాన్ని గూర్చి మాట్లాడినట్లు చెప్పి, ఆయన మరణం సజీవ మానవ ప్రపంచాన్నే గాక, విశ్వాంతరాళ సమస్త గోళాల్నీ కదిలించిందని సూచిస్తున్నాడు కవి.

"నిద్రపోతున్న ఎముకలు" అనేదాన్ని మరణానికి సంకేతంగా తీసుకున్నాడు. నాటిక ప్రారంభంలోనే "కవి" పాత్ర, శ్మశానాన్నీ, చీకటినీ, ఎముకల్నీ, వాటి బ్రతికిన దినాల తలపోతల్నీ వర్ణిస్తాడు. ఈ వర్ణన గీతపద్యాలలో, గ్రాంథిక భాషలో రాయబడ్డది. ఈ వర్ణన కాగానే, "ప్రకటన" లో లోకమంతా ఎవరి మరణం కోసం రోదిస్తోందని ప్రశ్న వెయ్యబడింది. కవి చెప్పిన పద్యాల్లోని శైలికీ, ఇక్కడ విషాద కంఠాల శైలికీ స్పష్టమైన భేదం ఉంది. శ్మశాన వర్ణన చేసినది కవి, మహాత్ముని మరణానికి ఏడుస్తున్నది సామాన్య ప్రజ. శైలిలో ఈ భేదం స్ఫురింపజెయ్యడం, కవి మెలకువని సూచిస్తుంది.

91. శ్రీ శ్రీ లక్ష్యం
(1) భావానికి శిల్పమనే దుస్తులు తొడగటం.
(2) భావాన్ని విస్మరించటం.
(3) అంతః సూత్రాన్ని వెతకటం
(4) వైచిత్రిని పట్టుకోవటం

92. శ్రీశ్రీ కవిత 'మరో ప్రపంచం' పునాది
(1) తిరోగమనం
(2) నిస్పృహ
(3) భావుకత
(4) అభ్యుదయం

93. శ్రీశ్రీ రాసిన నాటికలు మొత్తం ఎన్ని ?
(1) 15
(2) 11
(3) 12
(4) 13

94. 'అలౌకిక ఆలోచన' అంటే
(1) లౌక్యంతో కూడిన ఆలోచన
(2) ప్రపంచాన్ని గురించిన ఆలోచన
(3) బాధ్యతా హరితమైన ఆలోచన
(4) ప్రపంచంతో సంబంధం లేని ఆలోచన

95. 'నిద్రపోతున్న ఎముకలు' అనే భావన దేనికి సంకేతం ?
(1) ఆశావాదానికి
(2) మరణానికి
(3) ఆత్మకు
(4) ఆసత్యానికి

96. 'శిల్ప సహితం' అంటే
(1) శిల్పం లేకపోవటం
(2) శిల్పం వుండటం
(3) మంచి శిల్పం
(4) శిల్ప సంబంధమైన

97. పై విభాగంలోని మొదటి పేరాలోని "కావ్యాల మీద" అతనికి వున్న అధికారం" అంటే
(1) కావ్యాల మీద శక్తి
(2) కావ్యాల పరిచయం
(3) కావ్యాల విమర్శ
(4) కావ్యాల గురించిన లోతైన అవగాహన

98. ఏది 'సంపూర్ణ విమర్శ' అవుతుంది ?
(1) శ్రీశ్రీ ని చదవటం.
(2) శ్రీశ్రీ నించి ఉదాహరణ తీసుకోవటం.
(3) శ్రీశ్రీ రచనలన్నిటినీ పరిశీలించి ఒక సమగ్ర నిర్ణయానికి రావటం.
(4) శ్రీశ్రీ ఆత్మ లక్షణాన్ని అంచనా వేయటం.

99. 'శిల్ప స్పృహ' అంటే
(1) శిల్పాన్ని గురించి ఎరుకలో వుండటం
(2) శిల్పాన్ని స్పృహించటం
(3) శిల్పాన్ని గుర్తించటం
(4) శిల్పాన్ని మర్చిపోవటం

సూచన : ఇచ్చిన పద్యాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించండి. (ప్ర. 100 నుండి 105 వరకు)

"పట్టు జలతారు కలల కళ్ళు/వాంఛా బుద్బుద దేహం
పలుకు కులుకుల పెదవి/ఉన్మాద ఉన్మత్త విషాద గరళ ప్రణయం
మనసు ఎప్పుడూ ఒంటరి ద్వీపం/ప్రేమ మూడు ముక్కలాట
చీకటి తెలియని కళ్ళు/దుఃఖం తెలియని ఒళ్ళు
కన్నీళ్ళు రాని ప్రేమ/అసలెక్కడయినా ఉంటాయా" ?

100. 'ఉన్మాదం' అంటే
(1) పిచ్చి
(2) మదం
(3) మంత్రం
(4) ఆవేశం

101. కవి మనసును దేనితో పోల్చాడు ?
(1) మూడు ముక్కలాట తో
(2) గరళం తో
(3) ఒంటరి ద్వీపం తో
(4) జలతారు కళ్ళ తో

102. కవి దృష్టిలో ప్రేమ అంటే

(1) ఉన్మాదం

(2) గరళం

(3) మూడు ముక్కలాట

(4) పైది ఏదీ కాదు

103. ఈ కవితలో కవి అంతిమంగా చెప్పదల్చుకున్నది ?

(1) ప్రేమ అశాశ్వతమని

(2) ప్రేమ కన్నీళ్ళతో కూడుకున్నదని

(3) ప్రేమ నిరుపయోగమని

(4) ప్రేమ అలౌకికమని

104. ఈ పంక్తుల్లో కవి చెప్పదల్చుకున్నది ?

(1) ప్రేమ బుడగ లాంటిదని

(2) ప్రేమ ఒక ఉన్మాదమని

(3) ప్రేమ గరళమని

(4) ప్రేమలో కన్నీళ్ళు అనివార్యమని

105. 'వాంచాబుద్బుద దేహం' అంటే ?

(1) బుద్ధి లేని వాంఛ

(2) వాంఛతో కూడిన బుద్ధి

(3) కోరికతో కూడిన బుడగ లాంటి శరీరం

(4) ఒఠ్ఠి దేహం

సూచన : క్రింది ఇచ్చిన ప్రశ్నలకు సరి అయిన సమాధానం గుర్తించండి.

106. అంతకు ముందువున్న శైలిని అనుకరిస్తూ కాకుండా సొంత శైలిలో రాయటాన్ని ఏ విధమైన రచన అంటారు ?

(1) కాల్పనిక (fictional)

(2) సంభాషణ (dialogue for a play)

(3) సృజనాత్మక (creativity)

(4) లేఖ (letter)

107. ఈ క్రింది వాటిలో ఏది ఉన్నత స్థాయి ఆలోచనకు సంబంధించింది ?

(1) జ్ఞాపకం పెట్టుకోవటం (Remembering)

(2) అర్థం చేసుకోవటం (understanding)

(3) మూల్యాంకనం చేయటం (Evaluation)

(4) అనువర్తింప చేయటం (application)

108. ఒక ప్రత్యేక భాషకు సంబంధించిన వక్తల బృందం ఉపయోగించే ఒక తరహా భాషను ఏమంటారు ?

(1) ఉచ్ఛారితం (accent)

(2) మాండలికం (dialect)

(3) నొక్కి ఉచ్ఛరించటం (stress)

(4) స్వరం (tone)

109. ఈ క్రింది వాటిలో ఏ మాధ్యమం ఎక్కువ నేర్చుకునే అనుభవాన్నిస్తుంది ?

(1) టి.వి. రేడియో

(2) దృశ్యమాన మాధ్యమం

(3) నమూనాలు, పటములు

(4) క్షేత్ర పర్యటనలు

110. ఒక సినిమా హాలులో మీ వెనుక కూర్చున్న వ్యక్తి మొబైల్ ఫోనులో మాట్లాడుతున్నప్పుడు అతనికి/ఆమెకి ఆపమని చెప్పటానికి మీరు ఈ క్రింది వాటిలో ఏ వాక్యాన్ని ఉపయోగిస్తారు ?
   (1) బిగ్గరగా మాట్లాడటం ఆపండి.
   (2) దయచేసి హాలులో మొబైల్ వాడకండి.
   (3) దయచేసి మొబైల్ ఫోను ఉపయోగించకుండా వుంటారా ?
   (4) ఇక్కడ మొబైల్ వాడకుండా వుండటం సాధ్యం కాదా ?

111. ఈ క్రింది వాటిలో ఏది అనునయ రచన (Persuasive writing) ను సూచిస్తుంది ?
   (1) ఉద్యోగ మూల్యాంకనం, సంపాదకునికి రాసే లేఖలు.
   (2) జీవిత కథ, ఆత్మకథ.
   (3) విజ్ఞాన సర్వస్వం లోని వ్యాసాలు, రేఖా చిత్రాలు.
   (4) వార్తా కథనాలు, వాచక పుస్తకాలు.

112. అధిగ్రహణ నైపుణ్యాన్ని (meta cognitive skills) విద్యార్థులలో పెంపొందించటానికి ఉపాధ్యాయులు చేయాల్సిన పని ?
   (1) విద్యార్థులకు ముందుగా కొన్ని ప్రశ్నలివ్వటం.
   (2) ఎన్నిక చేసిన విభాగాన్ని అర్థం చేసుకోవటానికి అవసరమైన పదాలను విద్యార్థులు గుర్తు పెట్టుకొనేందుకు ముందుగా ఇవ్వటం.
   (3) చదివేటప్పుడు విద్యార్థులు స్వయంగా ప్రశ్నించు కోవటాన్ని నేర్పటం.
   (4) విద్యార్థులు తమకు తాముగా అవగాహనకు సంబంధించిన ప్రశ్నలు తయారు చేసుకునే అవకాశాన్ని కల్పించటం.

113. ఒక 'శీర్షికా వాక్యం' (topic sentence') అంటే
   (1) ఒక వ్యాసం లోని ప్రధాన భావన
   (2) ఒక కవితకు లేక వ్యాసానికి వుండే శీర్షిక
   (3) ఒక పేరా గ్రాఫు లోని ప్రధాన భావన
   (4) ఒక వ్యాసంలో లేదా ఒక పత్రం లోని ఉప శీర్షిక,

114. విద్యార్థులు ప్రపంచాన్ని ప్రేమించటాన్ని, ప్రశాంతమైన భవిష్యత్తును ఊహించడానికి, ప్రేరేపించటాన్ని, అలాగే విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించటాన్ని విద్యార్థులు కూడా ఇతరుల పట్ల శ్రద్ధ చూపించటం నేర్పే విద్యను ఈ విధంగా అంటారు.
   (1) దూర విద్య
   (2) విద్యాత్మక విద్య
   (3) వృత్తి విద్య
   (4) విలువల ఆధారిత విద్య

115. ఒక వాచకం లోని ఇతర పదాల నుండి అపరిచిత పదాల అర్థాన్ని వేరు చేసే నైపుణ్యాన్ని ______ నైపుణ్యం అంటారు.
   (1) వినికిడి
   (2) మాట్లాడే
   (3) అధ్యయన
   (4) రచన

116. వార్తా పత్రికలోని ఒక వ్యాపార ప్రకటనను శ్రద్ధగా చదవటంలో మీరు ఉపయోగించే అధ్యయన పద్ధతి ______.
   (1) తీవ్రతతో కూడినది (intensive)
   (2) దృష్టిపెట్టి పరిశీలించటం (scanning)
   (3) విస్తరణ (extended)
   (4) స్థూల దృష్టితో పరిశీలించడం (skimming)

117. అధ్యయనంలో సమీకరణ నైపుణ్యం (Gathering Skill) ను ఏమంటారు ?

(1) నోట్సు రాసుకోవటం (note-taking)

(2) విశ్లేషణ (analysis)

(3) పరిష్కరించటం (puzzling out)

(4) నోట్స్ తయారు చేసుకోవటం (note-making)

118. వినటం - మాట్లాడటం లను విశ్లేషించే తరగతి గదిలో జరిగిన ఈ సంభాషణను చదవండి. ఈ విద్యార్థుల్ని మీరు ఎట్లా విశ్లేషిస్తారు ?

ఉపాధ్యాయుడు : నీకిష్టమైన క్రీడ గురించి నీ మిత్రుడితో మాట్లాడు.

విద్యార్థి 1 : ఎందుకు ? మనం చర్చించ లేమా ?

విద్యార్థి 2 : సరే, నేను ఆమెతో కబడ్డీ గురించి మాట్లాడొచ్చా ?

(1) రెండవ విద్యార్థి సరిగ్గా మాట్లాడాడు. మొదటి విద్యార్థి తన అభిప్రాయాన్ని సరిగ్గా చెప్పలేక పోయాడు.

(2) మొదటి విద్యార్థి సరిగ్గా మాట్లాడాడు. రెండవ విద్యార్థి సరిగ్గా స్పందించ లేదు.

(3) మొదటి విద్యార్థి, రెండవ విద్యార్థి, ఇద్దరూ సరిగ్గా స్పందించారు.

(4) మొదటి విద్యార్థి, రెండవ విద్యార్థి, ఇద్దరూ సరిగ్గా స్పందించ లేదు.

119. పరిశోధన ప్రకారం, అధ్యయనంలో పాఠశాలలో చేర్చటానికి ముందు వారి విజయానికి అవసరమైన జ్ఞానాన్ని రూపొందించటానికి అత్యంత ప్రాముఖ్యత కలిగి, ఇంటి దగ్గర చెయ్యాల్సిన అభ్యాసం ఈ క్రింది వాటిలో ఏది ?

(1) నర్సరీ రైమ్స్‌ను పిల్లలచేత బట్టీ పట్టించటం.

(2) కుటుంబ సభ్యులు పాఠశాల గురించి మాట్లాడటం.

(3) తల్లి దండ్రులు పిల్లలకు పెద్దగా చదివి వినిపించటం.

(4) తల్లి దండ్రులు పిల్లలకు అక్షరాలు (alphabet) నేర్పించటం.

120. ఒక విద్యార్థి బిగ్గరగా చదువుతున్నప్పుడు అచ్చులో వున్న పదానికి బదులుగా అదే అర్థం కలిగిన వేరొక పదాన్ని వాడినప్పుడు ఉపాధ్యాయుడు చెయ్యాల్సిన సముచితమైన పని ?

(1) ఆ పదాన్ని సరిగ్గా చదవమని విద్యార్థికి చెప్పటం.

(2) విద్యార్థి చదవటాన్ని కొనసాగ నివ్వటం.

(3) ఆ పదాన్ని బిగ్గరగా చదవమని చెప్పటం.

(4) ఆ రెండు పదాల్ని రాసి పుస్తకంలో వున్నట్లుగా గుర్తించి చదవమనటం.

పరీక్షార్థి తెలుగును భాష – II గా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితే వారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

# భాగము – V

## భాష – II

## తెలుగు

సూచన : ఇచ్చిన పేరాను చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

**(ప్ర. 121 నుండి 129 వరకు)**

ఆధునికాంధ్ర సాహిత్యంలో, భావకవితా యుగంలో నండూరి సుబ్బారావు రచించిన "ఎంకిపాటలు" కి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ ప్రత్యేకతకి ప్రధాన కారణాలుగా నాలుగైదంశాలు చెప్పబడుతున్నై. మొదటిసారిగా గ్రామ్య భాషలో ఉత్తమ కవితని పలికించడం, జానపద గేయ ఫణితిని, అందులో అత్యంత సౌకుమార్యాన్ని అద్భుతంగా సాధించడం, ఎంకి నాయుడుబావల పాత్ర చిత్రణలో సమగ్రవైలక్షణ్యాన్ని సంతరించడం, ప్రకృతి వర్ణనలో నవ్యత చూపడం - మొదలైనవి. ఒక్క మాటలో, మహాకావ్య సామగ్రికి కావలసిన భావసాగరాల్ని, గ్రామ్య భాషా సౌందర్య ప్రవాహాలుగా మలచడం, ఎంకి పాటల ప్రత్యేకత. ఇంత మాత్రంచేత "ఎంకి పాటల్ని" గూర్చి పూర్తిగా చెప్పినట్లు కాదు. భావ కవితా యుగంలో, అనుభూతి మార్గంలో "ఎంకిపాటలు" సృష్టించిన వినూతనత్వం చాలా విచిత్రమైంది.

కాల్పనికోద్యమం యొక్క ప్రధాన లక్షణం, కవి, తన మనస్సు లోతుల్లో తాను కూరుకుని పోవడం. దాన్నే ఆత్మాశ్రయత్వం అని పిలుస్తాం. మనస్సులో అధోలోకాల్లో కూరుకుపోయి, అక్కడి అనుభూతుల్ని పలికించడంలో పరాకాష్ఠ పొందినవాడు కాబట్టే కృష్ణశాస్త్రి భావకవితోర్వశీ మనోహరు డయ్యాడు. మనస్సు లోతులకి పోయినకొద్దీ కవిత్వం జీవమూల వేదనని తట్టి మేల్కొలుపుతుంది. ఈ లక్షణం కృష్ణశాస్త్రి కవితలో నిరంతరధారగా ప్రవహిస్తుంది. దీన్ని యింద్రియాతీతమైన అనుభూతి అనుకుంటే, యిట్లాంటి మహానుభూతి కల్గించిన మరో మహాకవి నండూరి సుబ్బారావు. వీరిద్దరికి అనుభూతి అభివ్యక్తిలో ఒక భేదం ఉంది. కృష్ణశాస్త్రి, పూర్తిగా లోకాన్ని వదిలిపెట్టి, దివినించి దిగి రాకుండా ఆధ్యాత్మికత అంచుల మీదనే విహరించినవాడు. లౌకిక అనుభూతి పూర్తిగా వదిలిపెట్టి, అలౌకికతనే ప్రధానంగా గ్రహించిన వాడు. కాని నండూరి సుబ్బారావు లౌకికానుభూతిగుండా అలౌకికత్వాన్ని దర్శించిన వాడు. మనస్సులోని రెండు లోకాల మధ్య సరిహద్దు గీత గీస్తే, కృష్ణశాస్త్రి ఆ గీతకి చాలా దూరంగా నిలబడతాడు. సుబ్బారావు, సగం శరీరం యిటూ, సగం శరీరం అటూ ప్రకాశిస్తుండగా, లౌకికత్వం అలౌకికత్వంగా మారుతున్న క్షణాలలో ఈదులాడినవాడు. అందుకే కృష్ణశాస్త్రికి, ఆకారంలేని ఊర్వశి భావనామూర్తి కాగా, సుబ్బారావుకి మనం రోజూ చూచే ఎంకి, ఆలంబనమయింది.

121. ఇంద్రియాతీత అనుభూతి అంటే
(1) ఇంద్రియాలకు సంబంధించిన అనుభూతి
(2) బాహ్యానుభూతి
(3) ఆత్మకు సంబంధించిన అనుభూతి
(4) ఇంద్రియాలకు అతీతమైన అనుభూతి

122. "ఊర్వశి" ఎవరు ?
(1) కృష్ణశాస్త్రి కావ్య నాయక
(2) కృష్ణశాస్త్రి భార్య
(3) దైవ కన్య
(4) ప్రబంధ నాయికి

123. కృష్ణశాస్త్రి కవిత్వం ఈ క్రింది వాటిల్లో ఒక అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తుంది.
(1) ఆధ్యాత్మిక అనుభవం
(2) అలౌకిక అనుభూతి
(3) లౌకిక అనుభూతి
(4) నిస్పృహ

124. 'గ్రామ్య భాష' అంటే
(1) వ్యాకరణం లేని భాష
(2) ఆధ్యాత్మిక భాష
(3) అర్థం కాని భాష
(4) గ్రామీణులు మాట్లాడే భాష

125. ఈ క్రింది వాటిలో ఎంకి పాటలకున్న లక్షణం ఏది ?
(1) అవి వచన కవిత్వంలో వుండటం.
(2) అవి పద్యాలు కావటం.
(3) అవి గ్రామ్య భాషలో వుండటం.
(4) అవి సాంప్రదాయాన్ని నొక్కి చెప్పటం.

126. కాల్పనికోద్యమ ప్రధాన లక్షణం ?
(1) ఆత్మాశ్రయత
(2) కవి సమాజం గురించి రాయటం
(3) అంతర్లోకాలను వీక్షించటం
(4) రూప వాదం

127. 'ఆత్మాశ్రయం' అంటే ?
(1) ఆత్మను ఆశ్రయించటం
(2) ఆత్మను గురించి చర్చించటం
(3) కేవలం వ్యక్తిగతమైన అంశాల గురించి రాయటం
(4) దైవ కీర్తన

128. కాల్పనికోద్యమానికి మరియొక పేరు ?
(1) కల్పనకు సంబంధించిన ఉద్యమం
(2) భావ కవిత్వోద్యమం
(3) సామాజిక ఉద్యమం
(4) సంస్కరణోద్యమం

129. నండూరి సుబ్బారావు కవిత్వంలో కన్పించే రెండు అంశాలు ఏవి ?
(1) ఆధ్యాత్మికత, భావుకత
(2) లౌకికత్వం, అలౌకికత్వం
(3) నిరాశ, నిస్పృహ
(4) ఆత్మాశ్రయత, భావుకత

సూచన : ఇచ్చిన పేరాను చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సరి అయిన జవాబులు గుర్తించండి. (ప్ర. 130 నుండి 135)

మత సంబంధమైన కర్మకాండ నుంచి నాటకం పుట్టిందని భావిస్తారు. అనాది కాలం నుంచి ప్రచారంలో వున్న పురాణ గాథలను వ్యక్తులు నటిస్తూ చెప్పటం నాటక ప్రక్రియకు దోహదం చేసి వుంటుంది. పాశ్చాత్య దేశాలలో మొదట గ్రీసులో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. త్వరలోనే ఆయా దేశాలు, జాతులు తమ సంస్కృతీ నాగరికతలకు నాటకం సరైన వాహిక అన్న భావంతో ముందుకు వెళ్ళాయి. దీంతో వినోదానికైనా, విజ్ఞానికైనా నాటకం తిరుగులేని మాధ్యమంగా స్థిరపడింది. క్రమంగా ఈ ప్రక్రియ వ్యాపార దృష్ట్యా కూడా లాభధ్ధాయకమైందని తేలటంతో నాటక సంస్థలు బయలుదేరాయి.

భారతదేశానికి సంబంధించినంత వరకు వాల్మీకి రామాయణమే తొలి కావ్యం. ఆ తర్వాతే భాస కాళిదాసాదుల నాటకాలు వచ్చాయి. అయితే రామాయణకాలం కన్నా ముందునుంచే నాటక ప్రక్రియ మౌఖిక రూపంలో వుండి వుంటుంది. ఉత్తర రామాయణంలో లవ కుశులు పూర్వ రామాయణానికి సంబంధించిన రామ చరిత్రను ఆడుతూ పాడుతూ ప్రదర్శిస్తారు. కవిత్వంలో ఉన్నట్టే నాటక ప్రక్రియలోనూ 'దేశీ' భేదం వుంది. వ్యాపసాయక కార్యకలాపాలు నిర్వహించే సందర్భాలలో చరిత్ర పూర్వ మానవుడు జానపద నాటకాన్ని సృష్టించుకున్నాడు. అంటే, సృజన ప్రదర్శన ఏకకాలంలో నిర్వహించుకున్నాడు. యక్షగానాలు, చిందు భాగోతాలు, ఆశ్రితకులాల వారు ప్రదర్శించే అనేక సమాహార కళాత్మక విన్యాసాలు ఈ విభాగానికి చెందినవే. వాల్మీకి తర్వాతి కాలానికి చెందిన భరతుడు తన 'నాట్యశాస్త్రం' లో రూపకం లేదా దృశ్యకావ్యం అయిన నాటక ప్రక్రియను గూర్చి విపులంగా చర్చించాడు. ఆ తర్వాతి ప్రాచ్య పండితులు భరతుడు ప్రతిపాదించిన సూత్రాలను శ్రవ్య కావ్యానికి కూడా అన్వయించారు.

*"మృదులలిత పదార్థం గూఢశబ్దార్థహీనం"* (నాట్యశాస్త్రము) అన్న శ్లోకంలో కావ్యం అంటే దృశ్య కావ్యం 'సౌకుమార్యంతో వుండాలని, సులభంగా అర్థం కావాలని' వివరించాడు భరతుడు. సామాన్య ప్రేక్షకుణ్ణి ఆనంద పరచేటట్టుగా రూపకం వుండాలని భరతుని అభిప్రాయంగా చెప్పుకోవచ్చు.

పాశ్చాత్య లాక్షణికుల్లో ప్లేటోకు సృజనాత్మక రచనల పట్ల గౌరవం లేదు. 'Poets are liars and limitators of imitatinos' (కవులు (నాటక కర్తలు) అబద్దాలకోరులు, అనుకరణను అనుకరించే వారు) అని అభియోగం మోపాడు. కాని అతని శిష్యుడు అరిస్టాటిల్ (క్రీ.పూ. 384-322) దీన్ని ఖండించాడు. డేవిడ్ డేచెస్ పండితుడు తన 'Critical approaches to literature' (1977) గ్రంథంలో అరిస్టాటిల్ వాదాన్ని ఇట్లా ప్రస్తుతించాడు. "కవి అనుకరణకు అనుకరణను యాంత్రికంగా చేయడు. దానిలోని విశ్వజనీనమైన లక్షణాన్ని వెలికితీస్తాడు. ఒక సంఘటననో సన్నివేశాన్నో చారిత్రకంగా సత్యమైనప్పుడే వానిని కొత్త వెలుగులో చెప్తాడు. ఎప్పుడూ సంభావ్యత లేదా ఔచిత్యం అన్న సూత్రం ప్రకారమే కవి నడుచుకుంటాడు" (పుట.37) అంటాడు. అరిస్టాటిల్ అనేక శాస్త్రాలల్లో చేసిన సూత్రీకరణలకు ప్రతిపాదించిన సిద్ధాంతాలకు 19వ శతాబ్దం వరకు తిరుగులేకుండా పోయింది.

130. భారతదేశంలో మొదటి కావ్యంగా ఈ క్రింది వాటిలో ఒక దానిని పరిగణిస్తారు. అది ఏది ?
(1) భారతం
(2) భాగవతం
(3) రామాయణం
(4) అధర్వణవేదం

131. యక్షగానాలు, చిందు - భాగోతాలు ఈ క్రింది వానిలో ఒక దానికి చెందుతాయి.
(1) సాంప్రదాయానికి
(2) ఆధునికతకి
(3) విదేశీయతకి
(4) దేశీ సంప్రదాయానికి

132. భరతుని దృష్టిలో కావ్యం
(1) కఠినంగా వుండాలి.
(2) క్లిష్టంగా వుండాలి.
(3) అర్థమయ్యేట్లుగా వుండాలి.
(4) సౌకుమార్యంగా వుండాలి.

133. ప్లేటో దృష్టిలో కవులు
(1) అసమర్థులు
(2) శక్తివంతులు
(3) అబద్ధాలకోర్లు
(4) సత్యవంతులు

134. నాటకం ఈ క్రింది వాటిలో ఒకదాని నుండి పుట్టింది.
(1) పురాణాల నుండి
(2) కర్మకాండల నుండి
(3) విద్వేషాల నుండి
(4) యుద్ధాల నుండి

135. పాశ్చాత్య ప్రపంచంలో నాటకం మొదటగా ఏ దేశంలో ప్రారంభమయ్యింది ?
(1) గ్రీస్
(2) ఫ్రాన్స్
(3) ఇటలీ
(4) స్పెయిన్

సూచన : సరి అయిన సమాధానాలు గుర్తించండి. (ప్ర. 136 నుండి 150)

136. ఇతరులను అర్థం చేసుకొనే మరియు వాళ్ళతో సమర్థవంతంగా సంభాషించ గలిగే సామర్థ్యాన్ని ఏ తరహా చాతుర్యం (intelligence) అంటారు ?
(1) స్థల సంబంధ (spatial)
(2) భాషా సంబంధ (linguistic)
(3) అంతర మానవ సంబంధాల (inter personal)
(4) అంతర వ్యక్తిగత సంబంధ (intra personal)

137. ఒక ఉపాధ్యాయురాలు ఒక విద్యార్థి ఇచ్చిన తప్పు సమాధానానికి సానుకూల దృఢత్వం ద్వారా సమాధానం చెప్పినప్పుడు ఆ ఉపాధ్యాయురాలు ప్రదర్శిస్తున్న అవగాహన ఏది ?
(1) విద్యార్థి యొక్క ప్రతికూల ఉద్వేగ స్పందనను గ్రహించటం.
(2) భాషాభివృద్ధిని పెంచటం.
(3) అనేక రకాల నేర్చుకునే నమూనాలను తీసుకోవటం.
(4) గ్రహణ సంబంధ అభివృద్ధిని ప్రచారం చెయ్యటం.

138. ఒక విద్యార్థి విద్యలో పాల్గొని లబ్దిని పొందే సామర్థ్యాన్ని భౌతిక పరమైన, ఇంద్రియ పరమైన, మానసిక సంబంధమైన, నేర్చుకోలేని, వైకల్యం వల్ల నియంత్రించినపుడు వుండే వేరొక అవకాశం ఏది ?
(1) నివారణా విధానం (remediation)
(2) తరగతి గది నిర్వహణ (classroom management)
(3) మానవీయ శాస్త్రాల ఆధారిత విద్య (humanities based education)
(4) ప్రత్యేక అవసరాల విద్య (special needs education)

139. నిర్ధారణా ప్రమాణం (criteria of assessment) అనేది ఒక
(1) మూల్యాంకనా నిబంధన (evaluation guideline).
(2) ప్రశ్నలకు అనుసరించి చేసే మార్కుల పంపిణీ (remediation).
(3) విద్యార్థి సామర్థ్యం మీద వుండే సాధారణ అభిప్రాయం.
(4) విశ్లేషణా పరికరం (assessment tool).

140. ఈ క్రింద ఇచ్చిన జంట పదాల్లో ఒకే అంతిమ శబ్దం గల పదాలను గుర్తించండి.
(1) కవులు / కౌలు
(2) కష్టం / నష్టం
(3) పూలు / పూత
(4) సత్యం / సాక్ష్యం

141. నిర్మితవాద సిద్ధాంతం ప్రకారం విద్యార్థులు
(1) తమ అనుభవం ద్వారా, ఆ అనుభవానికి సంబంధించిన విషయాల గురించి ఆలోచించటం ద్వారా ప్రపంచాన్ని గురించి తమ స్వంత అగాహనను, జ్ఞానాన్ని ఏర్పరచుకుంటారు.
(2) సంబంధం లేని ఉదాహరణలను గ్రహించి మంచి నిర్ధారణకు వస్తారు.
(3) ఉపాధ్యాయుల సహాయంతో, అనేక రకాల మాధ్యమాల ద్వారా తమదైన సిద్ధాంతాలను రూపొందిస్తారు.
(4) తమదైన ఉపకరణాలను రూపొందించటం ద్వారా జ్ఞానాన్ని పొందుతారు.

142. శబ్దాలు, పదాల వర్గీకరణ, పదాంశ శాస్త్రి (morphological) సంబంధ విభజన, మొదలగు వాటి ద్వారా ఒక సందేశాన్ని గుర్తించటాన్ని ఏమంటారు ?

(1) చదవటం

(2) రాయటం

(3) వినటం

(4) మాట్లాడటం

143. విషయ కేంద్రక పద్ధతిలో నేర్చుకునే అనుభవాలు ఈ క్రింది వాటిలో ఒకదాని ప్రాతిపదికగా జరుగుతాయి.

(1) విద్యార్థుల ఆసక్తి

(2) తరగతి విషయం (course content)

(3) విషయానికి సంబంధించిన ఉపాధ్యాయుడి సామర్థ్యం

(4) విద్యాత్మక సాంకేతికత.

144. సహజ సామర్థ్యాన్ని ఈ క్రింది వాటిలో ఒకదాని ద్వారా తెలుసుకోవచ్చు.

(1) IQ పరీక్షలు (IQ tests)

(2) EQ పరీక్షలు (EQ tests)

(3) ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు

(4) సంచిత పాఠశాల నమోదు పట్టికలు (Cumulative school records)

145. ఒక భాష కంటే ఎక్కువ బాషల పరిజ్ఞానం అవసరమయ్యే ఉద్యోగాలను ప్రస్తావిస్తూ ఒక మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుడు బహుళజాతి సంస్థల గురించి పత్రికలలో, వార్తా పత్రికలలో వచ్చే వార్తలను తరచుగా వాడుతూ వుంటాడు. అలా వాడటం అనేది విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో ఈ క్రింది వాటిలో ఒకదాని ద్వారా గ్రహించవచ్చు.

(1) వివిధ రకాల ద్విభాషా సమూహాల లక్షణాలను గుర్తించటం ద్వారా.

(2) ప్రజలు వేరొక దేశానికి వలస వెళ్ళేందుకు కారణమయ్యే విషయాలను, పరిస్థితులను అర్థం చేసుకోవటం ద్వారా.

(3) ప్రపంచీకరణ నేపధ్యంలో బహుళ భాషలు వచ్చి వుండటం వల్ల వచ్చే ఉపయోగం గుర్తించటం ద్వారా.

(4) విద్యార్థులు పెద్దయిన తర్వాత ఎక్కడ వుండాలను కుంటారనే దాన్ని నియంత్రించటం ద్వారా.

146. వినటం - మాట్లాడటం అనే అభ్యాసాన్ని విశ్లేషిస్తున్నప్పుడు ఈ క్రింది సంభాషణను మీరెలా విశ్లేషిస్తారు ?

ఉపాధ్యాయుడు : ఢిల్లీలో వాతావరణం ఎందుకు మసకగా వుంటుంది ?

విద్యార్థి 1 : ప్రధానంగా పొగ, ధూళి కారణంగా.

విద్యార్థి 2 : నాది కూడా. అది కూడా మసకంగా వుంది.

(1) విద్యార్థి 1 — తప్పు సమాధానం
విద్యార్థి 2 — సరి అయిన సమాధానం

(2) విద్యార్థి 1 — సరి అయిన సమాధానం
విద్యార్థి 2 — తప్పు సమాధానం

(3) విద్యార్థి 1 — తప్పు సమాధానం
విద్యార్థి 2 — తప్పు సమాధానం

(4) విద్యార్థి 1 — సరి అయిన సమాధానం
విద్యార్థి 2 — సరి అయిన సమాధానం

147. వాచకంలో ఒక పదం యొక్క 'విలువ' అంటే

(1) ఒక సందర్భంలో ఆ పదాన్ని పరోక్షంగా వాడటం.

(2) ఒక పదాన్ని అనేక పద్ధతుల్లో వాడటం.

(3) ఒక పదానికి వున్న నిఘంటు అర్థం.

(4) ఒక నిర్దిష్ట సందర్భంలో ఆ పదానికి వున్న ప్రాముఖ్యత.

148. _______ భాషా బోధన విద్యార్థి చేసే అర్థవంతమైన, ఖచ్చితమైన పరస్పర సంభాషణను నొక్కి చెబుతుంది.

(1) వ్యాకరణ - అనువాద(grammar-translation)

(2) ద్విభాషా (bilingual)

(3) సమాచార పంపిణీ (communicative)

(4) అనియత (informal)

149. ఒక ప్రాథమిక ఉపాధ్యాయుడు విద్యార్థి యొక్క వినికిడి సామర్థ్యాన్ని క్రింది వానిలో ఒకదాని ద్వారా ఎక్కువగా పెంపొందించ గలుగుతారు ?

(1) రోజువారి అభ్యాసాల్లో నిర్దిష్టంగా వినికిడి అభ్యాసాలను సమైక్య పరచటం ద్వారా.

(2) విద్యార్థులు మాట్లాడుతున్నప్పుడు వాళ్ళు మాట్లడుతున్న దాన్ని అప్పుడప్పుడు పునరుశ్చరణ చెయ్యమని చెప్పటం ద్వారా.

(3) విద్యార్థులు మాట్లాడుతున్నప్పుడు ప్రత్యామ్నాయ వినికిడి ప్రవర్తన (listening behaviour) ను వినియోగించటం ద్వారా.

(4) విద్యార్థులను తాము వింటున్న దానిని గురించి గట్టిగా ఆలోచించమని తరచుగా గుర్తు చెయ్యటం ద్వారా.

150. ఒక ఉపాధ్యాయురాలికి తన తరగతిలో అనేక భాషా నేపధ్యాల నుంచి వచ్చిన విద్యార్థులు వున్నారు. వాళ్ళకు అదనపు మద్దతు ఇచ్చేందుకు ఆమె తరచుగా తన మౌకిక సంభాషణలో పదాల శబ్దాలను సాధారణ వాక్యాలలో కలపటం ద్వారా శరీర కదిలికలను కూడా వుపయోగిస్తుంది. అలా చెయ్యటం ద్వారా ఆమె ప్రధానంగా వుపయోగిస్తున్న నైపుణ్యం ఈ క్రింది వాటిలో దేనికి సంబంధించినది ?

(1) లయ (Rhythm)

(2) సంకేత ప్రయోగ శాస్త్రం (Pragmatics)

(3) శబ్దశాస్త్ర సంబంధిత స్పృహ (Phonological awareness)

(4) వాక్య నిర్మాణం (Syntax)

SPACE FOR ROUGH WORK

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి లేదా నలుపు బాల్-పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

2. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

3. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

4. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

5. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

6. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

7. పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

8. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.

9. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.

10. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

11. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.

12. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

**READ CAREFULLY THE FOLLOWING INSTRUCTIONS:**

1. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with Blue/Black Ball Point Pen on Side-2 of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
2. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
3. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
4. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet / Answer Sheet in the Attendance Sheet.
5. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/ room.
6. Each candidate must show on demand his / her Admission Card to the Invigilator.
7. No candidate, without special permission of the Superintendent or Invigilator, should leave his / her seat.
8. The candidates should not leave the Examination Hall without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet a second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
9. Use of Electronic / Manual Calculator is prohibited.
10. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
11. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
12. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Room / Hall.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***

**निम्नलिखित निर्देश ध्यान से पढ़ें :**

1. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के पृष्ठ-2 पर केवल एक वृत्त को ही पूरी तरह नीले/काले बॉल पॉइन्ट पेन से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
2. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
3. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
4. परीक्षा पुस्तिका / उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाज़िरी-पत्र में लिखें ।
5. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश कार्ड के सिवाय किसी प्रकार की पाठ्य सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
6. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-कार्ड दिखाएँ ।
7. अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
8. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं हाज़िरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाज़िरी-पत्र पर हस्ताक्षर नहीं किए तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान हाज़िरी-पत्र में दिए गए स्थान पर *अवश्य लगाएँ* ।**
9. इलेक्ट्रॉनिक / हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
10. परीक्षा-हॉल में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा ।
11. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
12. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी कक्ष / हॉल छोड़ने से पूर्व उत्तर पत्र कक्ष-निरीक्षक को अवश्य सौंप दें ।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।***

SEAL